జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 16-08-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 756 పేజీలు: 4 వెల: రూ.7






# జెండా పండుగ

**✲ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జాతీయ జెండాను ఎగురవేసిన మంత్రి అచ్చెన్నాయుడు ✲ అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు ✲ ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్ ✲ ప్రధాన ఆకర్షణగా పోలీస్ 'డాగ్ షో' ✲ ఉత్తమ ఉద్యోగులు, అధికారులకు ప్రశంసా పత్రాలు ✲ సంక్షేమానికి స్వర్ణయుగం సాధించడమే లక్ష్యం: మంత్రి అచ్చెన్నాయుడు ✲ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల రెపరెపలు**

శ్రీకాకుళం, ఆగస్టు 15 (వార్త): 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశభక్తి గీతాలాపనతో మార్మోగింది. శ్రీకాకుళం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక వాహనంలో పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం పరేడ్ తిలకించారు. వేదిక నుంచి మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సుపరిపాలనతో రాష్ట్రంలో సంక్షేమానికి స్వర్ణయుగం తీసుకువస్తూ గడిచిన రెండేళ్లలో రూ.1.49 లక్షల కోట్లను ఖర్చు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేశామని వివరించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు రూ.120 కోట్ల ఆర్థిక లబ్ధి చేకూరిందని, 3.04 లక్షల మందికి ప్రతి నెలా రూ.129.99 కోట్ల విలువైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. తల్లికి వందనం కింద 2.54 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.381.68 కోట్లు చేశామని, దీపం-2 పథకంలో రూ.166 కోట్ల ఉచిత సిలిండర్ల సబ్సిడీ అందించామని వెల్లడించారు. రైతులకు అండగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ కింద 2.79 లక్షల మందికి రూ.183.61 కోట్లు బదిలీ చేశామని, మత్స్యకారులకు వేట నిషేధ భృతి కింద 16,738 మందికి 32.38 కోట్లు అందించామని వివరించారు. అలాగే తుఫాను కారణంగా దెబ్బతిన్న తీరప్రాంత మత్స్యకారులకు నివారి పరిహారాన్ని త్వరలోనే విడుదల చేస్తామని, పీఎం కిసాన్, రైతు భరోసా మిగిలిన వాయిదాల జమ పూర్తయిందని తెలిపారు. జిల్లా మౌలిక వసతులు, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి వెల్లడించారు. మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పనులు 76 శాతం పూర్తయ్యాయని, పలాస విమానాశ్రయ భూసేకరణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. మహేంద్రతనయ ఆఫ్-షోర్ ప్రాజెక్టును వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసి 26 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, నేరడి బ్యారేజ్ నిర్మాణానికి 641.10 కోట్ల రూపాయల పాలనా అనుమతులు లభించాయని, జలధార-జలహారతి ద్వారా 205 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద 130 లక్షల పనిదినాలు కల్పించి జిల్లాను రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిపామన్నారు. పొందూరు ఖాదీకి భౌగోళిక గుర్తింపు, రోడ్ల పునర్నిర్మాణంపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియా, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.అధికారులతో కలిసి పలు స్టాల్స్‌ను పరిశీలించారు. జిల్లా ప్రగతిని వివరించే శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. పోలీస్ 'డాగ్ షో' ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఆయా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, అధికారులకు ప్రశంసా పత్రాలను మంత్రి అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు జాతీయ జెండాలను పట్టుకుని ఆర్ట్‌కళాశాల మైదానంలో కలియదిరిగారు. దేశ భక్తి గీతాలతో మైదానం మార్మోగింది.

## జిల్లా పోలీసు కార్యాలయంలో..

80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల స్ఫూర్తితో దేశ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.అలాగే, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి.శ్రీనివాసరావు, ఎల్. శేషాద్రి, డీఎస్పీలు సిహెచ్. వివేకానంద, లక్ష్మణరావు, గోవిందరావు, భాస్కర్ రెడ్డి, భవాని, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో..

స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను, వారు పాటించిన రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనభై సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, ఆనాడు గాంధీజీతో పాటు అనేకమంది పోరాట యోధులు పడిన కష్టాలు, సేవలు నేటి తరం చిన్న పిల్లలకు సైతం తెలిసేలా వివరించాలని ఆయన సూచించారు.సమాజంలో ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి తమ విధులను సక్రమంగా నిర్వహించినప్పుడే కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ వ్యవస్థల పనితీరు మెరుగ్గా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గత ఏడాది కాలంగా రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి మెరుగైన సేవలు అందించారని అభినందించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్న పిల్లలు మహాత్మా గాంధీ, స్వాతంత్ర్య పోరాట ఘట్టాలపై అధ్యయనం చేస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొనాలని కాంక్షించారు. జిల్లా ప్రజలకు, కలెక్టరేట్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అక్కడే జాతి మీద మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియాతో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వయంగా మిఠాయిలు పంచిపెట్టారు. వారితో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమానికి కలెక్టరేట్ లోని పలు విభాగాల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

## పౌర సంబంధాల కార్యాలయంలో..

జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీఐపీఆర్వో) కే. చెన్నకేశవరావు జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజలకు సమాచార శాఖ ద్వారా మెరుగైన సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎన్. రాజు, సహాయ పౌర సంబంధాల అధికారి పి. మురళీధర్, ఏవీఎస్ మురళి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## నగరపాలక సంస్థ కార్యాలయంలో..

వందేళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ ఆకాంక్షించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణకు ముందు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2047 నాటికి 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్రప్రదేశ్' సాధించడమే లక్ష్యంగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. పట్టణాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు 28 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఆర్ట్స్ కాలేజీ వద్ద 132 కేవీ సబ్ స్టేషన్‌తో పాటు తాగునీరు, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం చేపడుతు న్నట్లు స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందితో పాటు పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందించారు. మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది అందిస్తున్న నిరంతర సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పాండ్రంకి శంకర్, క్లస్టర్ ఇంచార్జి అందవరపు సంతోష్, ప్రభుత్వ సర్వజన ఆసు పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, నగర ప్రజలు పాల్గొన్నారు.







జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు



## - వివిధ పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**పలాస, ఆగస్టు 15(వార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పలాసలో వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.

### వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో..

ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో పలాస నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు శాసుమాన శ్యామ్‌సుందర్, జిల్లా బూత్ కమిటీ నాయకుడు బమ్మిడి సుధాకర్, 20వ వార్డు బూత్ కమిటీ నాయకుడు గజ్జి బాలయ్య, వాసుపల్లి బాలకృష్ణ, సోమేష్, గోవింద్, కార్మికులు పాల్గొన్నారు.

### సీఐటీయూ కార్యాలయ ఆవరణలో

సీఐటీయూ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణలో సీఐటీయూ నాయకుడు ఎన్. గణపతి, సీపీఎం నాయకుడు టి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకునేందుకు స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ప్రజలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎం. లావణ్య, జి. జ్యోతి, జె. భాగ్యలక్ష్మి, బత్తిని ప్రసాదరావు, ఎం. పరశురాం, బి. శకుంతల, కె. సుహాసిని, ఎం. నిర్మల, నవ్య తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో..

బంకేశ్వరమ్మ ఆలయం వద్ద భారతీయ జనతా పార్టీ పలాస నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల సేవలను నాయకులు స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలవలస వైకుంఠరావు, మాజీ పలాస నియోజకవర్గ కన్వీనర్ రామానంద స్వామీజీ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటు అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వైశ్య రాజ్‌మోహన్‌రాజ్, టౌన్ ప్రధాన కార్యదర్శి బొండా శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్కోజు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు



**మందస, ఆగస్టు 15(వార్త):** యూటీఎఫ్, జన విజ్ఞాన వేదిక, స్పందన సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గరిమెళ్ల సత్యనారాయణ జీవిత చరిత్ర, పర్యావరణ పరిరక్షణ-రైతులపై ప్రభావం అంశాలపై పోటీలు నిర్వహించారు. అంబుగాం మోడల్ స్కూల్, జీజే కళాశాల మందస, కృష్ణాపురం, ఒరియా పొత్తంగి, సిరిపురం, జీఆర్‌పురం ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరిగింది. యూటీఎఫ్ మండల కోశాధికారి ఎస్.సోమనాదం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విజేతలకు స్వాతంత్ర్య సమరయోధులు, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. స్పందన ప్రతినిధులు, డాక్టర్ కర్రి ప్రసాదరావు తదితరులు పాఠశాలను పుస్తకాలు బహుకరించారు.

## వీరగున్నమ్మకు ఘన నివాళులు



**మందస, ఆగస్టు 15(వార్త):** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వీరగున్నమ్మపురం వద్ద ఉన్న వీరనారి వీరగున్నమ్మ స్తూపానికి రైతు సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలవుతున్నా రైతులు పండిస్తున్న పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదన్నారు. ఎరువులు, నాణ్యమైన పురుగు మందులు అందడం లేదని, తరతరాలుగా సాగులో ఉన్నటువంటి మందస పొందర వీధి, బాలిగాం, పిడిమందస తదితర రైతుల భూములపై చిన్న జీయర్ ట్రస్ట్ కోర్టు నోటీసులు పంపి, రైతులకు కోట్లు చుట్టూ తిప్పి మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. దీనిపై ప్రభుత్వాలు స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పొందర నిరంజన్, గున్న బాబురావు, బి.వల్లభరావు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల పోరాట ఫలమే స్వతంత్రం



**మందస, ఆగస్టు 15(వార్త):** మహనీయుల పోరాట ఫలమే నేటి మన స్వేచ్ఛా భారతమని తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన అన్నారు. మందస మండలంలోని బాలిగాం ఉన్నత పాఠశాల, స్థానిక గ్రామ సచివాలయంలో స్వాతంత్ర్య వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. వేడుకలకు బావన దుర్యోధన ముఖ్య అతిథిగా, హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి.. బావన దుర్యోధన మాట్లాడారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల పోరాట ఫలమే నేటి మన స్వేచ్ఛా భారతమన్నారు. రేపటి పౌరులైన విద్యార్థులు ఆ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, క్రమశిక్షణతో కూడిన చదువు ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. మందస మండలాన్ని విద్య, అభివృద్ధి రంగాలలో ముందుంచడమే మనందరి లక్ష్యం కావాలన్నారు. అనంతరం బాలిగాం గ్రామ సచివాలయం వద్ద జరిగిన వేడుకల్లో సచివాలయ సిబ్బందిని, వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ పారదర్శకంగా అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రశంసాపత్రం




**విజయనగరం, ఆగస్టు 15(వార్త):** రేగిడి ఆమదాలవలస పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్తమ సేవలందించిన కానిస్టేబుల్ సుధీర్‌కుమార్‌కు 80వ స్వాతంత్ర్య వేడుకలు పురష్కరించుకొని శనివారం విజయనగరం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎ.ఆర్ దామోదర్ ప్రశంసాప్రతాన్ని అందచేశారు. సుధీర్‌కు జిల్లా, డివిజన్, మండలాలకు చెందిన అధికారులు అభినందనలు తెలిపారు.

## అకడమిక్ ఇనస్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నరసన్నపేట, ఆగస్టు 15 (వార్త):** నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకడమిక్ ఇనస్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) పేడాడ దాలినాయుడు తెలిపారు. సుందరాపురం, నరసన్నపేట, దేశవానిపేట, చెన్నాపురం ప్రభుత్వ పాఠశాలల్లో ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోస్టులకు టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోగా నరసన్నపేట ఎంఆర్సీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఎంఈవో సూచించారు. అర్హత, ఇతర నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు.



# సేవా కార్యక్రమాల్లో హెల్పింగ్‌హ్యాండ్స్ స్ఫూర్తి

**పలాస, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బడగాం గ్రామంలో డాక్టర్ పవన్ కుమార్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు శనివారం అందజేశారు.




### విద్యార్థులకు విద్యా సామగ్రి

గ్రామంలోని 30 మంది పాఠశాల విద్యార్థులకు మిల్టన్ వాటర్ బాటిల్లతో పాటు డబుల్ రూల్, ఫోర్ రూల్, చెక్ రూల్ నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. వృద్ధులు, పేదలకు చేయూత గ్రామంలోని వృద్ధులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్నెపు శేషమ్మ, అగురు అమ్మెమ్మ, రట్టి రాజారావు, సవర శకుంతల, సవర చిన్నారిలకు ఫౌండేషన్ తరపున ఒక్కొక్కరికి రూ.4,000 నగదు సహాయంతో పాటు 5 కిలోల బియ్యం సంచులను అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని నిర్వాహకులు పేర్కొన్నారు. నిరంతరం సేవా కార్యక్రమాలు

సమాజ సేవే లక్ష్యంగా ఏర్పాటైన డాక్టర్ పవన్ కుమార్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులోనూ విద్య, వైద్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన బడగాం గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలకు ఫౌండేషన్ ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలవడం ద్వారా సేవా స్ఫూర్తిని చాటడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.

## అవార్డు అందుకున్న మందస ఎస్ఐ కృష్ణప్రసాద్



**మందస, ఆగస్టు 15(వార్త):** మందస పోలీసు స్టేషన్‌ను సముచిత స్థానంలో నిలబెట్టడంతో విజయం సాధించారు మందస ఎస్ఐ కూటికుప్పల కృష్ణప్రసాద్. ఫ్రెండ్లీ పోలీసింగ్, సమాజ సేవ, నేరాలను అరికట్టడం, గంజాయిపై ఉక్కుపాదం, పశువుల అక్రమ రవాణా.. ఇలా ఒకటేమిటి.. అన్ని విధాలా ఎస్ఐ కృష్ణప్రసాద్ మందస పోలీసు స్టేషన్ కు జిల్లాలోనే గుర్తింపు తీసుకువచ్చారు. ఇటీవల మందస ప్రాంతంలో సామాజిక కార్యక్రమాలు, హెల్మెట్ ఆవశ్యత, సైబర్ నేరాలు, మహిళలను గౌరవించడం, బ్యాంకింగ్ మోసాలను అరికట్టడం తదితర అంశాలపై ప్రజలను చైతన్యం చేయడంతో కృతర్థులయ్యారు. దీంతో జిల్లా పోలీసు బాస్ ఎస్ఐ కృష్ణప్రసాద్ సేవలను గుర్తించారు. స్వాతంత్ర్యదినోత్సవం వేడుకల రోజున ఆయనకు అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా శనివారం ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, శ్రీకాకుళం శ్రీకాకుళం శాసనసభ్యుడు గొండు శంకర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు. అవార్డు అందుకున్న కృష్ణప్రసాద్ కు మందస మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీ నాయకులు, పోలీసు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం





**జి.సిగడాం, ఆగస్టు 15(వార్త):** ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎంపీడీఓ రామకృష్ణారావు, తహసీల్దార్ ఎం సరిత అన్నారు.జి.సిగడాం మండల వ్యాప్తంగా శనివారం 80 వ స్వాతంత్ర్య సంబరాలు అంబరాన్నంటాయి. భాతువ, జి.సిగడాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మండల ప్రజా పరిషత్, మండల రెవెన్యూ , పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అధికారులు, వైద్యాధికారులు, అతిథులు, ప్రిన్సిపాళ్లు, హెచ్ఎంలు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల, వీరులు, దేశభక్తుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. జాతి యావత్తు వారి త్యాగాలను మరువలేదని కీర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, దేశంలో విభిన్న వర్గాల ప్రజలు ఉన్నారని అందరూ ఐకమత్యంతో ఉండాలని సూచించారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవమును పురష్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన క్రీడలు, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, డీటీ నిర్మల, ఎస్.ఐ అప్పలసూరి, డిప్యూటీ ఎంపీడీవో మురళీ, వైద్యాధికారులు యశ్వంత్, అనూష, ప్రతిష్ఠశర్మ, సుమబిందు, ఎంఈఒ అరసాడ రవి, ముళ్ళ శ్రీనివాసరావు, జెడ్‌పీటీసీ కాయల రమణ, ఎంపీపీ ప్రతినిధి మీసాల వెంకటరమణ, ఏపీఒ చోళ్ల సత్యనారాయణ, ఏపీఎం రెడ్డి రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, విద్యార్థులు, పంచాయితీ కార్యదర్శులు, విర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ..

**మందస, ఆగస్టు 15(వార్త):** మందసలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ మందస మండలశాఖ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు అంపోలు త్రినాథరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో జెండా వందనం చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కొర్ల పాపారావు దేశభక్తి గేయాలను ఆలపించారు. మజ్జి బాబురావు, వాయిలపల్లి రామారావు, సుభాష్ చంద్రపాణిగ్రాహి తదితరులు స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ప్రధాన కార్యదర్శి వాయిలపల్లి నారాయణరావు మాట్లాడుతూ దేశంలో పాలకులు నీతివంతంగా తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. ప్రజలు సహకరించినట్లయితే తప్పనిసరిగా భారతావని ప్రపంచంలోనే ప్రముఖ స్థానం పొందుతుందన్నారు. ప్రతీ ఒక్కరి కృషి కూడా అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంపోలు త్రినాథరావు, వాయిలపల్లి నారాయణరావు, కొర్ల పాపారావు, గొర్లె సాంబమూర్తి, దువ్వాడ క్రిష్ణమూర్తి, పొందూరు వేణుగోపాలరావు, వడ్డి అభిమన్యు, పొందూరు కేశవరావు, దువ్వాడ దామోదరం, కొర్ల పాపారావు, ఎన్.తౌడు, కొర్ల వాసుదేవరావు, అంపోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం



**మందస, ఆగస్టు 15(వార్త):** ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన అన్నారు. మందస మండలంలోని బెల్లుపటియా పంచాయతీలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రతీ ఒక్కరి సమస్యను మా స్వంత సమస్యగా భావించి పరిష్కరిస్తామన్నారు. పింఛన్లు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై స్థానికులతో నేరుగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బావన దుర్యోధనతో పాటు క్లస్టర్ కో ఇంచార్జి బేసి ఈశ్వరరావు, యూనిట్ కన్వీనర్ డేబాసిస్ పండా, రట్టి లింగరాజు, ఔగాన ఈశ్వరరావు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం



**సోంపేట, ఆగస్టు 15(వార్త):** రవీంద్ర భారతి పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రమేష్ కుమార మాట్లాడుతూ భారతదేశాన్ని క్రమంగా ఆక్రమించుకొని ఆధిపత్యం జలాయించి భారతీయుల స్వేచ్ఛ స్వాతంత్రాలను పూర్తిగా హరించారని అన్నారు. తిరిగి స్వాతంత్రం కోసం దేశంలో అనేకమంది మహానుభావులు పోరాటాల ద్వారా ఆత్మార్పణ ద్వారా ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు . నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్ మాట్లాడుతూ ఈ స్వాతంత్రం వ్యక్తులు తమ జీవితాలను నియంత్రించుకోవడానికి వారి కలలను కొనసాగించడానికి మరియు ఇతరులపై ఆధారపడకుండా కొత్త అవకాశాలను అన్వేషించడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.కృష్ణారావు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

## పేదలకు వరం.. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం

### - బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష

**పలాస, ఆగస్టు 15 (వార్త):** పేదలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) వరంలా అండగా నిలుస్తోందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాసలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.6,03,038 విలువైన చెక్కులను శిరీష పంపిణీ చేశారు. బుడ్డు ఊర్మిళకు రూ.2,13,734, రత్నాల ఈశ్వరరావుకు రూ.2,16,841, ఉదయపురం మనోహర్‌కు రూ.1,72,463 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ అత్యవసర వైద్య చికిత్స తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని బాధిత కుటుంబాలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**మెళియాపుట్టి, ఆగస్టు 15(వార్త):** స్వాతంత్ర్య వేడుకలను మండలంలో వాడవాడల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించారు. మండలంలో గల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్, గ్రామ సచివాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలు, వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం, తదితర దగ్గర్ల జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులను స్వాతంత్రం సంగ్రామంలో చేసే త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ పాపారావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రానా ఈశ్వరమ్మ, బస్సు మన పిఎసిఎస్ కార్యాలయం వద్ద పిఎసిఎస్ అధ్యక్షులు సలాం మోహన్రావు, పోలీస్ స్టేషన్ వద్ద సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సమీర్ అలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి కిషోర్, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, ఎంపీయుపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, నలంద పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ జె జె ఎస్ ప్రతాప్, జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటుగా ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, ఎంఈఓలు సవర దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మనాభం, ఎస్ఎంసీ చైర్మన్లు బూరగాన చినబాబు, మల్లిపెద్ది శ్రావ్య, టీడీపీ నాయకులు అనపాన రాజశేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు పొట్నూరు మోహన్‌రావు, స్వాతంత్ర్య సమరయోధులకు పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు వందేమాతరం, జనగణమనతో పాటు దేశభక్తి గీతాలు ఆలపించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పదాన్ని కావించారు. ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగులు సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**శ్రీకాకుళం, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ కేంద్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నాయకులు, కార్యకర్తలు వారిక నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని పేర్కొన్నారు. దేశం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారు చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ శ్రీమతి కిల్లి కృపారాణి మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్‌సింగ్ తదితరులు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగం కల్పించిన భావప్రకటన, వాక్ స్వాతంత్ర్యం, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేసి సామాన్య ప్రజల హక్కులు, స్వేచ్ఛను కాపాడే దిశగా పాలన సాగాలని ఆకాంక్షించారు. సమాజంలో మానవ విలువలు, ఆర్థిక సమానత్వం పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు అంబటి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్, మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవింద గోపాల్, మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు కేవీఎల్ఎస్ ఈశ్వరి, దేశెల్ల గోవింద మల్లిబాబు, కరిమజ్జి మల్లేశ్వరరావు, ఆమదాలవలస కోఆర్డినేటర్ బొచ్చ వెంకటరమణ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు చాన్ భాషా, మాజీ డీసీసీ కార్యదర్శి లఖినేని నారాయణరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పూడి కిరణ్‌కుమార్, కూన రామారావు, గొల్లపల్లి దాలయ్య, గుంట బారికా అప్పారావు, కొత్తకోట్ల జోగి నాయుడు, బొడ్డేపల్లి శ్రీనివాస్, ఎన్.వెంకటరమణ, రాగోలు నాగశివ, పలపాల రమేష్‌కుమార్, వేదాంతం తిరుమలరావు, సూర్యా బేగం, కోడూరు విజయ్‌కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## జలుమూరులో 80వ స్వాతంత్ర్య వేడుకలు



**జలుమూరు, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జలుమూరు మండలంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేటు విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. దీంతో మండలవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. జలుమూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వాన గోపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని ఎంపీపీ వాన గోపి అన్నారు. వారి త్యాగాలు, ఆశయాలు నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తితోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ వేదికపై బలమైన శక్తిగా ఎదుగుతోందని అన్నారు. ఎంఆర్ఓ కార్యాలయంలో జెడ్.పి.టి.సి మెండా విజయశాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.ఓ జెన్ని రామారావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత, విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారు విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవరచుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. మండలంలోని పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక, దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రదర్శనలు నిర్వహించగా, జాతీయ గీతాలాపనతో ఆయా ప్రాంగణాలు మార్మోగాయి. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యాన్ని వివరిస్తూ పలువురు ఉపాధ్యాయులు, అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో మండల తహసీల్దార్ జె. రామారావు, ఎంపీడీవో చిన్నమ్మడు, ఎం.ఆర్.ఓలు బమ్మిడి మాధవరావు, ప్రసాదరావు, వివిధ కార్యాలయాల సిబ్బంది, శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో జలుమూరు మండలంలో రోజంతా సందడి నెలకొంది.

## హిరమండలంలో ..



**హిరమండలం, ఆగస్టు 15 (వార్త):** మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులతో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాటం, త్యాగం దేశభక్తి ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని ప్రతి పేదవాడికి, చివరి వ్యక్తికి అందినప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం వస్తుందన్నారు. తహశీల్దార్ కె.బాలక్రిష్ణ, ఎంపీడీవో కాళీప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే స్వాతంత్ర్యం కేవలం హక్కు మాత్రమే కాదని, త్యాగధనులు అందించిన అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. అనంతరం హిరమండలం మండల పరిధిలో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్సిల్ ముల్లుపై అల్లూరి చిత్రం



**నరసన్నపేట, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెన్సిల్ ముక్కపై స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు సూక్ష్మ చిత్రాన్ని రూపొందించినట్లు వీరమల్లు నాగ నరసింహాచారి శనివారం నరసన్నపేటలో తెలిపారు. అల్లూరి సీతారామరాజుపై అభిమానంతో పెన్సిల్ ముక్కపై సూక్ష్మ చిత్రాన్ని రూపొందించానని, ఈ చిత్రాన్ని తయారు చేయడానికి సుమారు 8 గంటల సమయం పట్టిందని ఆయన తెలిపారు. గతంలోనూ పెన్సిల్, శుద్ధ ముక్కలపై పలు సూక్ష్మ చిత్రాలను రూపొందించినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన ఈ సూక్ష్మ చిత్రం పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వీరమల్లు నాగ నరసింహాచారిని పలువురు అభినందించారు.

# సామాజిక సేవే లక్ష్యం



**పలాస, ఆగస్టు 15(వార్త):** సామాజిక సేవే లక్ష్యంగా పలాస లయన్స్ క్లబ్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది. క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తి, సేవాభావాన్ని చాటుకున్నారు. క్లబ్ అధ్యక్షుడు నంబల కోదండ రామయ్య, కార్యదర్శి తమ్మినేని మాధవరావు, కోశాధికారి అప్పారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సేవే లక్ష్యంగా పనిచేసిన పలాస లయన్స్ క్లబ్ ప్రజా సేవకు ప్రాధాన్యమిస్తూ పలు సామాజిక కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, అవసరాల్లో ఉన్న వారికి సహాయం వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి తమ వంతు సహకారం అందిస్తోందని అన్నారు. ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు యువతను సామాజిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించడంలో క్లబ్ సభ్యులు చురుగ్గా వ్యవహరిస్తున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సభ్యులు పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతూ.. సామాజిక బాధ్యతను చాటుకుంటున్న పలాస లైన్స్ క్లబ్ కార్యక్రమాలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. క్లబ్ సభ్యులు మధుసూదన్, పైల జోహార్, బమ్మిడి నాగేశ్వరరావు, మల్ల లక్ష్మీనారాయణ, డోకి రామారావు, టీ.వై. రెడ్డి, కె.పి. రామన్న, వై. వెంకట్రావు, గున్న మధు, తలగాన కిషోర్ కుమార్, తప్పల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో..



**సంతబొమ్మాళి, ఆగస్టు 15 (వార్త):** సంతబొమ్మాళి మండలంలో 80వ స్వాతంత్ర్య వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పోలీస్‌స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఆయుర్వేద వైద్యశాలలు, వసతి గృహాలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. వాడవాడలా దేశభక్తి నినాదాలు మార్మోగగా, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. సంతబొమ్మాళి, నౌపడ పోలీస్ స్టేషన్ లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుర్వేద వైద్యశాలల్లో అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, వక్తృత్వం తదితర పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పలుచోట్ల మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు, తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమేనన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పర్వదినాల నిర్వహణ ద్వారా యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యత, బాధ్యతాయుత పౌరస్ఫూర్తి మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు. విదేశీ పాలనకు చరమగీతం పాడి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులకు ప్రతి భారతీయుడు ఎప్పటికీ రుణపడి ఉంటాడన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాజశేఖర్

**జలుమూరు, ఆగస్టు 15 (వార్త):** శ్రీముఖలింగంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు, 2024 శ్రీకాకుళం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నాయుడుగారి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు వందనం సమర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు జాతీయ పతాకానికి అభివందనం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వేడుకలను నిర్వహించారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని పేర్కొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. జలుమూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీముఖలింగం మాజీ సర్పంచ్ గుంట కర్ణవీరుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వంటి మహనీయుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. దేశభక్తి ప్రతి ఒక్కరి హృదయంలో నిండాలని, జాతీయ సమైక్యతను కాపాడుతూ దేశ ప్రగతికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 'వందేమాతరం' నినాదాలతో రాజీవ్ భవన్ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో శ్రీముఖలింగం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మోహన కోటేశ్వరరావు, సోషల్ వర్కర్, రిటైర్డ్ సీఐ రామ సూర్యారావు, పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటేలా ఉత్సాహంగా సాగాయి.



## దేశ పురోగమనంలో భాగస్వాములవుదాం



**సోంపేట, ఆగస్టు 15(వార్త):** దేశ పురోగమనంలో మనమంతా భాగస్వాములు కావాలని తహసిల్దార్ బి. అప్పలస్వామి పేర్కొన్నారు. తహసీ ల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని శనివారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహానుభావులను, పోరాటయోధులను ఎన్నటికీ మర్చిపోకూడదని అన్నారు. స్వాతంత్రం అనంతరం భారతదేశం అనేక రంగాల్లో పురోభివృద్ధి సాధించిందని అన్నారు. ప్రతి ఉద్యోగి, వ్యక్తి తమ దైనందిన వృత్తులలో నిమగ్నమై ఆయా రంగాలను తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో డిటి ఉమామహేశ్వరరావు, సిబ్బంది,సబ్ ట్రెజరీ అధికారి, సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**మందస, ఆగస్టు 15(వార్త):** స్వాతంత్ర్య వేడుకలు మందస మండలంలో ఘనంగా జరిగాయి. ప్రతీ ఒక్కరిలో జాతీయ భావం కనిపించింది. గ్రామ, గ్రామాన త్రివర్ణపతాకం రెపరెపలాడింది. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీఓ వై.వెంకటరమణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బలివాడ శ్రీహరి, జెండా వందనంకావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలను కొనియాడారు. మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమన్నారు. భారతావని స్వేచ్ఛావాయువులను పీల్చుకుంటుండడానికి కారణం ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణార్పణమేనన్నారు. ఉద్దానం, పల్లపు, మైదాన, గిరిజన ప్రాంతాల్లో స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా జరిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో త్రివర్ణపతాకం రెపరెపలాడింది. గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమాల్లో మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో బలగం ఫౌండేషన్



**ఇచ్ఛాపురం, ఆగస్టు 15(వార్త):** బలగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థినుల కోసం మై ఇండియా -మై ప్రామిస్ అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.దేశభక్తి అనేది కేవలం జాతీయ పండుగల సందర్భంగా జెండా ఎగురవేయడం, నినాదాలు చేయడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన రోజువారీ జీవితంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వామి కావాలనే సందేశాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు "నా దేశం కోసం నేను..." అనే అంశంతో ప్రత్యేకంగా రూపొందించిన ఏ 6 పరిమాణంలోని ప్రామిస్ కార్డులు ను అందించారు. ప్రతి విద్యార్థిని భారతదేశం కోసం తాను వ్యక్తిగతంగా చేయగలిగే ఒక మంచి పనిని లేదా బాధ్యతను తన కార్డుపై రాసింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలను సంరక్షించడం, నీటిని వృథా చేయకపోవడం, బాగా చదువుకోవడం, తల్లిదండ్రులు మరియు పెద్దలను గౌరవించడం, ఇతరులకు సహాయం చేయడం, దేశ ఆస్తులను కాపాడటం, బాధ్యతాయుతమైన పౌరురాలిగా ఎదగడం వంటి అనేక విలువైన ప్రతిజ్ఞలను విద్యార్థినులు చేశారు.ఫౌండేషన్ చైర్మన్ కాళ్ల జయదేవ్, కాళ్ల సిద్దూ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## సాధు శంకర్‌రావు, జాఫర్ షరీఫ్‌కు ఉత్తమ ఉద్యోగి పురస్కారాలు



**జలుమూరు, ఆగస్టు 15 (వార్త):** జలుమూరు మండల డీటీ సాధు శంకర్‌రావు, సీఎస్‌డీటీ జాఫర్ షరీఫ్ ఉత్తమ ఉద్యోగి పురస్కారానికి ఎంపికయ్యారు. శనివారం వారు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నుంచి ఈ అవార్డులను అందుకున్నారు. వీరిని ఎంఆర్ఓ జెన్ని రామారావు అభినందించారు. సహచర ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# అల్లాడలో మిద్దె ఇల్లు ప్రారంభం

- అవసరం లేని వస్తువులను సేకరించి పేదలకు అందజేత
- పుస్తకాలు, బట్టలను యువతకు ఉపయోగపడేలా పంపిణీ
- వినూత్న కార్యక్రమానికి గ్రామస్తుల సహకారం కోరిన అధికారులు

**జలుమూరు, ఆగస్టు 15 (వార్త):** అల్లాడ గ్రామంలో 'మిద్దె ఇల్లు' కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి అధికారి సవర చిన్నారావు ఆధ్వర్యంలో సచివాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇళ్లలో ఉపయోగించకుండా మిగిలిపోయిన పుస్తకాలు, బట్టలు తదితర వస్తువులను గ్రామస్తుల నుంచి సేకరించి అవసరమైన వారికి అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు, చదువుకోవాలనే ఆసక్తి ఉన్న యువతకు ఉపయోగపడే పుస్తకాలు, ఇతర సామగ్రిని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులు మరొకరికి అవసరమైన సమయంలో ఉపయోగపడేలా చేయడం ద్వారా సామాజిక బాధ్యతను పెంపొందించవచ్చని గ్రామ అభివృద్ధి అధికారి సవర చిన్నారావు తెలిపారు. గ్రామస్తులు తమ వద్ద అవసరం లేని పుస్తకాలు, బట్టలను అందించి కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ విధానం ద్వారా అవసరమైన వస్తువులు ఒకచోట సేకరించి, వాటిని అవసరమైన వారికి సులభంగా అందించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఈ వినూత్న కార్యక్రమం గ్రామంలో పరస్పర సహకారం, సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.




## సీఆర్ఎంటీ సరస్వతికి ఉత్తమ పురస్కారం



**జలుమూరు, ఆగస్టు 15 (వార్త):** చల్లపేట ఉన్నత పాఠశాల సీఆర్ఎంటీ సరస్వతికి ఉత్తమ పురస్కారం లభించింది. విద్యా కార్యక్రమాల అమలులో ఆమె చూపుతున్న చొరవ, విధుల నిర్వహణలో కనబరుస్తున్న ప్రతిభను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. సమగ్ర శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పప్పల వేణుగోపాల్ సరస్వతిని అభినందించారు. ఆమెకు సహచరులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## రామ్‌ప్రసాద్‌కు ఉత్తమ సేవా పురస్కారం



**నరసన్నపేట, ఆగస్టు 15 (వార్త):** నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ అధ్యాపకుడు దుగ్గివలస రామ్‌ప్రసాద్ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. విద్యా రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నుంచి ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆ సహచర అధ్యాపకులు, విద్యార్థులు, పలువురు అభినందనలు తెలిపారు.

## సీఆర్ఎంటీ శ్రీనివాసరావుకు ఉత్తమ అవార్డు



**నరసన్నపేట, ఆగస్టు 15 (వార్త):** నరసన్నపేట ఎమ్మార్సీ కార్యాలయ సీఆర్ఎంటీ శ్రీనివాసరావుకు ఉత్తమ పురస్కారం లభించింది. శనివారం ఆయన సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ పప్పల వేణుగోపాలరావు నుంచి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును ఎంఈవోలు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు అభినందించారు. పలువురు విద్యాశాఖ సిబ్బంది, సహచరులు కూడా ఆయనకు అభినందనలు తెలిపారు.

## వరప్రసాద్‌కు ప్రశంసాపత్రంపై హర్షం



**కవిటి, ఆగస్టు 15 (వార్త):** బొర్ర పుట్టుగ గ్రామానికి చెందిన బొర్ర వరప్రసాద్ ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ శ్రీకాకుళంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తిస్తూ సోంపేటకు చెందిన శ్రీ శయన చైతన్య దీపిక స్వచ్ఛంద సంస్థ హర్షం వ్యక్తం చేసింది. అలాగే స్వగ్రామం బొర్ర పుట్టుగ లోనూ గ్రామస్తులు,యువకులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అందరి నోట్లో నాలుకలా ఉంటూ ప్రతి ఒక్కరికి ఏదో విధంగా సహాయపడే వరప్రసాద్ కు ఇటువంటి గౌరవం దక్కడం ఎంతో ఆనందకరమని ఉద్దానంలో పలువురు పేర్కొంటున్నారు.

# కరకవలస ఎంపీయూపీ పాఠశాలలో..



**జలుమూరు, ఆగస్టు 15 (వార్త):** కరకవలస గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీయూపీ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి కరకవలస నీటి సంఘం అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు శ్రీ బొంగు వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. భారత ప్రధానమంత్రి గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని బొంగు వెంకన్న పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. యువత దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. కరకవలస గ్రామ యువత, ప్రజలు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులలో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే కరకవలస ఎంపీయూపీ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని బొంగు వెంకన్న హామీ ఇచ్చారు.

పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు పాఠశాల సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## నరసన్నపేటలో గ్రామసభ

మౌలిక వసతుల సమస్యలపై చర్చ

- పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి
- శివనగర్ కాలనీ ముంపు సమస్య పరిష్కారానికి సూచన
- సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని ప్రత్యేక అధికారి హామీ

**నరసన్నపేట, ఆగస్టు 15 (వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదలపై శనివారం నిర్వహించిన గ్రామసభలో చర్చించారు. స్థానిక గాంధీ కళా మండపం ఆవరణలో జరిగిన ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని పీస కృష్ణ కోరారు. పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఇదిలా ఉండగా శివనగర్ కాలనీలో వర్షాలు కురిసిన సమయంలో ఏర్పడుతున్న ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని రావాడ గణపతిరావు కోరారు. నీటి నిల్వల కారణంగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. గ్రామసభలో వచ్చిన సూచనలు, ప్రజల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రత్యేక అధికారి హామీ ఇచ్చారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక వసతులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈవో జగన్మోహన్‌రావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు బోయిన సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. గ్రామసభలో స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వాటి పరిష్కారంపై ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం



**నరసన్నపేట, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు పోరాడిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. దేశభక్తి నినాదాలతో టీడీపీ కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది.

## విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలి



**పోలాకి, ఆగస్టు 15(వార్త):** మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 80వ స్వాతంత్ర్య వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తెలుగు నాగేశ్వరరావు మాస్టర్, నీటి సంఘం అధ్యక్షులు ధర్మాన అమ్మనాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు కాయ రవి, మెండ రమేష్, మెండ రామన్న, జుత్తు తాతబాబు, సవర రాజారావు, బొంగు ఎల్లయ్య, దుంగ సీతారాం, మెండ రమణ, భైరి రాము, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు అజరామరం

**సారవకోట, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని సారవకోట మండల పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సారవకోట మండలంలోని ఎంపీడీఓ, ఎంఆర్ఓ కార్యాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాల ప్రాంగణాల్లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజల సమక్షంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని ఆయన పేర్కొన్నారు. వారి త్యాగాలు, ఆశయాల స్ఫూర్తితోనే భారతదేశం నేడు ప్రపంచ వేదికపై బలమైన శక్తిగా ఎదుగుతోందని కొనియాడారు. దేశాభివృద్ధిలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించడంతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. దేశభక్తి నినాదాలు, జాతీయ గీతంతో కార్యక్రమ ప్రాంగణాలు మార్మోగాయి. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యుదాఘాత బాధిత కుటుంబానికి ఆదివాసీ సంక్షేమ పరిషత్ సాయం

- ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం,

ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలి: వాబ యోగి

**సారవకోట, ఆగస్టు 15(వార్త):** రైవాడ ఆదివాసీ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమైన జన్ని లచ్చుమయ్య కుటుంబాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ పరామర్శించి అండగా నిలిచింది. శుక్రవారం రాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో జన్ని లచ్చుమయ్యకు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో ఇంట్లోని సామగ్రి, దుస్తులు, నగదు సహా అన్ని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో బాధిత కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. విషయం తెలుసుకున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ. యోగి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే దగ్ధమైన ఇంటి స్థానంలో కొత్త ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని, ఐటీడీఏ ద్వారా బాధిత కుటుంబానికి అవసరమైన అన్ని విధాలా సహాయం చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరఫున 25 కిలోల బియ్యం, టార్పాలిన్, పప్పులు, కాయగూరలు, దుప్పట్లు, వంట సామగ్రితో పాటు రూ.3,000 అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య సలహాదారు పడాల. మాదయ్య, మండల అధ్యక్షులు చింతపల్లి భాస్కర్, జన్ని. ప్రవీణ్, సవితి షణ్ముఖరావు, జన్ని మోహన్ బాబు, జన్ని రాజేష్, జన్ని మురళి తదితర నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

# 2029లో పలాసకు స్వాతంత్ర్యం తెస్తా

### జైలు నుంచి వచ్చిన వెంటనే జెండా ఎగరేశా!

### ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులా.. అరెస్టులా?

### జెన్-జి ఉద్యమమే నేటి స్వాతంత్ర్య పోరాటం

### - డాక్టర్ సీదిరి అప్పలరాజు



**పలాస, ఆగస్టు 15 (వార్త):** వైసీపీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం ప్రగతిభవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలు చేసి సాధించిన స్వాతంత్ర్య ఫలాలు సామాన్యుడికి పూర్తిస్థాయిలో అందుతున్నాయా? అని ప్రశ్నించారు. రైతుకు గిట్టుబాటు ధర, యువతకు ఉద్యోగాలు, మహిళలకు భద్రత, పేదలకు గౌరవప్రదమైన జీవనం అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాధించినట్లని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. ప్రజలు తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ఎవరూ అడ్డుకోలేరన్నారు. తనపై నమోదైన కేసులు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని ఆరోపిస్తూ.. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా ప్రజల కోసం తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

### భారీగా తరలివచ్చిన శ్రేణులు

అప్పలరాజు జైలు నుంచి విడుదలైన నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు పలాస, కాశీబుగ్గతో పాటు టెక్కలి, మందస, వజ్రపుకొత్తూరు, సోంపేట ప్రాంతాల నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. "జై అప్పలరాజు.. జై జగన్" నినాదాలతో ప్రగతిభవన్ ప్రాంగణం మార్మోగింది. పూలమాలలు, బాణసంచాతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపీ పలాస పట్టణ అధ్యక్షుడు శిస్టు గోపి, పైల వెంకటరమణ (చిట్టి), మీసాల సురేష్‌బాబు, సుజాత పండా, బమ్మిడి సంతోష్, పలాస మండల పార్టీ అధ్యక్షులు దువ్వాడ రవి, తదితర నాయకులతో పాటు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం

### మండపల్లి స్కూల్ కి బీరువా బహుకరణ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 15 (వార్త):** మండపల్లి పంచాయతీ జిల్లా పరిషత్ హైస్కూల్లో 80వ స్వతంత్ర దినోత్సవశీ వేడుకలు లో మాజీ సర్పంచ్ ప్రతినిధి పిట్ట మామయ్య రెడ్డి పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ స్కూల్ కి మాజీ సర్పంచ్ ప్రతినిధి పిట్ట మామయ్య రెడ్డి సొంత డబ్బులు 7500రూపాయలుతో బీరువా అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు పాతిర్ల బీమారావు, పాతిర్ల వల్లభరావు, బర్రి డాలురెడ్డి, వెంకటేష్ ,అంబటి తేజ పాల్గొన్నారు.

### దేవాలయం అభివృద్ధికి రూ.36వేల వితరణ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 15 (వార్త):** మశాకపురంలో కొలువైన పాండురంగ స్వామి ఆలయంలో గత నెలలో అంగరంగ వైభవంగా జరిగిన ఆషాడ మాస జ్యేష్ఠ ఏకాదశి త్రిదిన మహోత్సవాల సందర్భంగా ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి వెచ్చా కేశవరావు సుమారు లక్ష రూపాయల విలువ చేసే 350 గ్రాముల వెండి కిరీటాన్ని, సుమారు 30 వేల రూపాయల విలువ చేసే బంగారు నేత్రాలను, తిరునామాన్ని స్వామి కి గతంలో అందజేశారు. ఈ సందర్భంగా చివరి రోజున భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి అయిన వ్యయం 36 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.

### వైభవంగా జలయాత్ర



**ఇచ్ఛాపురం, ఆగస్టు 15 (వార్త):** ముడియా వీధి లో నూతనంగా నిర్మించిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని బహుదా నది నుండి జలయాత్ర చేపట్టారు. ముడియా వీధి నుంచి పెద్ద ఎత్తున మహిళలు పవిత్ర బహుదా జలాలను శోభాయాత్ర గా తీసుకుని వచ్చారు. ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తారు.

### ఉత్తమ సేవలకు సత్కారం

**ఇచ్ఛాపురం, ఆగస్టు 15 (వార్త):** ఉత్తమ సేవలు కి గాను సత్కారం లభించింది. ఎం ఈ వో 2 ఎస్.విశ్వనాధం, తహశీల్దార్ ఎన్. వెంకట రావు,టౌన్ కానిస్టేబుల్ పడాల రంజిత్ ,లొద్దపుట్టి సి అర్ ఎం టి తులసీరావు కి అవార్డు లభించింది. 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు.



### నారాయణ సంస్మరణ సభలో ఘన నివాళులు



**పలాస, ఆగస్టు 15 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని అంతరకుడ్డ గ్రామానికి చెందిన మున్సిపల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి అర్దిని నారాయణ సంస్మరణ సభ శనివారం ఆయన స్వగృహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలాస-కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్ బల్ల గిరిబాబు, పెద్దలు డి. నాగభూషణరావు నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి నివాళులర్పించారు. నారాయణ మున్సిపాలిటీలో అందించిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. నారాయణ మృతి మున్సిపాలిటీకి, సహచర ఉద్యోగులకు తీరని లోటని వక్తలు పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నారాయణ కుటుంబానికి ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. సంస్మరణ సభలో స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మున్సిపల్ అవుట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీదిరి రాకతో సోంపేటలో సందడి



**సోంపేట, ఆగస్టు 15 (వార్త):** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం సోంపేట రావడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సందడి నెలకొంది. డాక్టర్ అప్పలరాజు తన సతీమణి శ్రీదేవితో కలిసి ఇటీవల తన బెయిల్ కోసం విశేషంగా కృషి చేసిన సీనియర్ అడ్వకేట్ వడిశ బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు, స్థానిక ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, కంచిలి ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,వైసీపీ నేతలు పొడుగు కామేసు, పిట్ట హేమ, రమేష్, నీలయ్య తదితర అనేకమంది నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టౌన్ హాల్ లోని బాలకృష్ణ నివాసం వద్దకు చేరుకోవడంతో అక్కడ సందడిగా నెలకొంది. సీదిరి బెయిల్ పై రిలీజ్ కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజును కూటమి నాయకులు కుట్రలతో జైలుకు పంపడాన్ని వైసిపి వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్న విషయం తెలిసిందే. ఇటువంటి కపట నాటకాలు ఎంతకాలం సాగవని వైసీపీ నేతలు పేర్కొన్నారు. ఇదే విధమైన కేసులలో కూటమినేతలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్న తీరు ప్రతి ఒక్కరు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా బెయిల్ కోసం విశేషంగా కృషి చేసిన సీనియర్ అడ్వకేట్ బాలకృష్ణ తో పాటు జూనియర్లు సిలగాన భాస్కరరావు, కళ్యాణీలను స్థానిక ఎంపీపీ డాక్టర్ దాసు సన్మానించారు.

### ఏపీటీపీసీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

### -జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్ వజ్జ బాబురావు

**పలాస, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ (ఏపీటీపీసీ) కార్యాలయంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్జ బాబురావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కేవలం చారిత్రక ఘట్టం కాదని, ప్రతి భారతీయుడి బాధ్యతను గుర్తుచేసే పవిత్ర స్ఫూర్తి అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి, నిస్వార్థ సేవలు నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. స్వేచ్ఛ కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్, శక్తివంతమైన భారతదేశ నిర్మాణానికి ఐక్యంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఏపీటీపీసీ మరింత సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంస్థ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. దేశభక్తి జై హింద్.. జై భారత్!నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ ఎండీ, వైస్ చైర్మన్ శేఖర్ బాబు, జనరల్ మేనేజర్ హనుమా నాయక్, మేనేజర్ ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమే జెండా పండగ



**పలాస, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర సమరయోధుల అపార త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ జెండా పండుగను ఘనంగా జరుపుకుంటున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ఎన్నో కష్టాలను, త్యాగాలను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తూ జాతీయ పతాకాన్ని గర్వంగా ఎగురవేస్తున్నామని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, సమాజంలో ఐక్యత, దేశభక్తి, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులను సన్మానించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పలువురు నాయకులు, అధికారులు, సిబ్బంది పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, కూటమి నాయకులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్ఫూర్తితో సంబరాలు

### -ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు

**శ్రీకాకుళం, ఆగస్టు 15 (వార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్టల్ ప్యాలెస్‌తో పాటు తోటపాలెం ప్లైవుడ్ పరిశ్రమ వద్ద నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ సూర శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అలాగే యువత దేశ భవిష్యత్తుపై బాధ్యతతో వ్యవహరించాలని, విద్య, ఉపాధి, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి పేదలు, నిరుపేదలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ సిబ్బంది, కార్మికులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో ముువ్వన్నెల జెండా రెపరెపలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 15 (వార్త):** వాడవాడలా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు జాతీయ జెండా ఆవిష్కరించారు. మండపల్లి ఆంధ్రా బాపిస్ట్ చర్చిలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి ప్రత్తి అన్వేష్ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ దేవేంద్రరెడ్డి, రవీంద్రభారతిలో డాక్టర్ వివేక్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.కృష్ణ, స్వర్ణభారతిలో చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈదుపురం శ్రీవిద్యానికేతన్‌లో కరస్పాండెంట్ మజ్జి మార్కండేయులు, శాంతినికేతన్ స్కూల్ దక్కత కృష్ణమర్తి ఆధ్వర్యంలో బాలబ్రహ్మానందసరస్వతి, నీలాపుపుట్టుగలో మాజీ ఎంపీపీ నీలాపు ఢిల్లీరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ సూర్యారావు, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. జనసేన ఆధ్వర్యంలో దాసరి రాజు 80 అడుగుల భారీ జెండాతో ర్యాలీ నిర్వహించారు. బాలకృష్ణాపురంలో బోరుభద్ర లోహిదాసు, జ్ఞానభారతి స్కూల్‌లో రూరల్ ఎస్సై జనార్ధనరావు, 22వ వార్డు అంగన్వాడీ కేంద్రం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో పీఓ రాజేశ్వరి, ఆటో యనియన్ వద్ద రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి, రూరల్ ఎస్సై జనార్ధనరావు, గొల్లవీధిలో బిజెపి ఆధ్వర్యంలో ధనుష్ రంగా, ధర్మపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కొళిగాంలో స్కూల్ చైర్మన్ శ్రీకాంత్ మహంతి, పంజావీధి స్కూల్‌లో చైర్మన్ దొరబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు.ఎల్ ఐ సి ఆఫీస్ వద్ద బ్రాంచ్ మేనేజర్ కరణం నాయుడు జెండా ఆవిష్కరించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.

Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546